తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, ఫిబ్రవరి 19, 2025 | సంపుటి-1 సంచిక-69 పేజీలు - 10

The Largest Readers Local Digital




## పల్లెలకు పాకిన

# గంజాయి కల్చర్!

- హైస్కూల్, ఇంటర్ విద్యార్థులే టార్గెట్
- మత్తులో ఊగుతున్న యువకులు
- ముందుగా అలవాటు చేసి దందాకు వాడుకుంటారు..
- తనిఖీలకు దూరంగా అధికారులు
- వైన్స్, కల్లుపై ఉన్న శ్రద్ద గంజాయిపై పెట్టరా ?
- ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు

వివరాలు 3 లో

గంజాయి, డ్రగ్స్ యధేచ్ఛగా విళయతాండవం చేస్తోంది.. చీకటి దందాకు అభంశుభం తెలియని టీనేజీ యువకులను, హైస్కూల్ విద్యార్థులను టార్గెట్ అవుతున్నారు.. చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటు న్నారు.. గంజాయి, డ్రగ్స్ ముఠా దర్జాగా పాఠశాలలు, కళాశాలలను ఎంచుకుంటూ వారి దందాను కొనసాగి స్తున్నారు.. గంజాయిపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు నిద్రావస్థలో మగ్గుతున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి.. కేవలం పట్టణాలకే పరిమితమైన ఈ దందా పల్లెలకు సైతం పాకింది.. పల్లెల్లో నెలకొంటున్న గంజాయి కల్చర్‌పై సిరి ప్రత్యేక కథనం..

(పాపన్నపేట-సిరిన్యూస్)








## దుర్గమ్మ నగలు ఏమైనట్లు?

సిరి ఎఫెక్ట్

### ఏడుపాయల అమ్మవారి ఆభరణాలపై గళమెత్తిన నేతలు

- అధికారులకు బీజేవైఎం నేతల సూటిప్రశ్న
- శివరాత్రి జాతరకు అలంకరించకుంటే ఈవో కార్యాలయం ముట్టడిస్తాం
- అభివృద్ధికి నోచుకోని ఏడుపాయల దేవస్థానం
- పాలకమండలి ఏర్పాటు చేయరా ?
- బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్

ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారి బంగారు నగల అలంకరణపై అధికారుల తీరు ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా పలు అనుమానాలకు తావిస్తోందని బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ ఆరోపించారు. సిరి దినపత్రికలో ఈనెల 3వ తేదీన సిరి దినపత్రికలో వనదుర్గమ్మ నగల జాడెక్కడ ? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి బీజేవైఎం నాయకులు స్పందించారు.

- పాపన్నపేట, (సిరిన్యూస్)

2

## అన్నదాత ఫర్టిలైజర్ షాపు తనిఖీ

### సిరి కథనానికి స్పందన




సిరి ఎఫెక్ట్

- రికార్డులు, బిల్స్, ధరల పట్టిక పరిశీలన
- రైతులకు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు
- నారాయణఖేడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్
- బాధిత రైతు పొలం పరిశీలించిన అధికారులు



2



## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

### సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు
- టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బీ. మహేష్ దత్ ఎక్కా

6

## నీటి ఎద్దడి లేకుండా చూడండి



- వేసవిలో తాగు, సాగు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే పరిష్కరించాలి: సీఎస్ శాంతికుమారి

5

### డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసనలు

## ప్యారానగర్ గరం..గరం..

- డంప్ యార్డు ముట్టడికి యత్నం
- ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బైఠాయించిన నల్లవల్లి గ్రామస్తులు
- సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

7






### రెండేళ్లుగా ఎఫ్ఐఆర్ కు

## దిక్కులేదు?

- చోరీపై ఫిర్యాదిస్తే పట్టించుకోని వైనం
- నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పోలీసుల తీరు
- ఆదుకోవాలని బాధితుని మొర

3

# దుర్గమ్మ నగలు ఏమైనట్లు?



- ఏడుపాయల అమ్మవారి ఆభరణాలపై గళమెత్తిన నేతలు
- అధికారులకు బీజేవైఎం నేతల సూటిప్రశ్న
- శివరాత్రి జాతరకు అలంకరించకుంటే ఈవో కార్యాలయం ముట్టడిస్తాం
- అభివృద్ధికి నోచుకోని ఏడుపాయల దేవస్థానం
- పాలకమండలి ఏర్పాటు చేయరా ?
- బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్

**పాపన్నపేట, ఫిబ్రవరి 18(సిరిన్యూస్)** ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారి బంగారు నగల అలంకరణపై అధికారుల తీరు ఆశ్చర్యానికి గురి చేయడమే కాకుండా పలు అనుమానాలకు తావిస్తోందని బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ ఆరోపించారు. సిరి దినపత్రికలో ఈనెల 3వ తేదీన సిరి దినపత్రికలో వనదుర్గమ్మ నగల జాడెక్కడ ? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి బీజేవైఎం నాయకులు స్పందించారు. మంగళవారం వారు ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకొని మాట్లాడారు. ఏడుపాయల అమ్మవారి జాతర సమయంలో కూడా బంగారు నగలు అలంకరించకపోవడానికి గల అంతర్యం ఏమిటని, బంగారు నగలు ఎక్కడ ఉన్నాయో తెలపాలని సూటిగా ప్రశ్నించారు. గతంలో ఉన్న దేవదాయ శాఖ ఈవో బంగారు నగలని ఇంటికి తీసుకెళ్లిన కేసు దర్యాప్తు ఎక్కడ వరకు వచ్చిందని ప్రశ్నించారు. పాలకమండలిని నియమించక పోవడానికి గల కారణం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. రానున్న శివరాత్రి జాతరకు అమ్మవారి బంగారు ఆభరణాలతో అలంకరించాలని లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఈవో కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. భక్తులకి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు అసెంబ్లీ సాక్షిగా ఏడుపాయలకు రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి మాటలకే పరిమితం కావడం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలతో కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. ఏడుపాయల పుణ్యక్షేత్రానికి మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషం కానీ ఏడుపాయల దేవస్థానానికి ఎలాంటి అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని విమర్శించారు. ప్రభుత్వానికి ఆదాయం తీసుకురాని, ప్రభుత్వ ఆధీనంలో లేని మెదక్ చర్చికి రూ.29 కోట్లు సీఎం మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చే దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఏడుపాయల దేవస్థానాన్ని గాలికి వదిలేయడం శోచనీయమన్నారు. చర్చికి రూ.29 కోట్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే ఏడుపాయల అభివృద్ధి కూడా నిధులు తీసుకురావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే, రాష్ట్ర నాయకులు వాళ్లాస్ అరవింద్, లీగల్ సెల్ కన్వీనర్ గిరి, సతీష్, జగదీష్, అనిల్, శ్యామ్, కొల్చారం బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.


సిరి | ily.com | సిరి | 3

వనదుర్గమ్మ నగల జాడెక్కడ?

ఉత్సవ వేళల్లో కనిపించని వైనం

# అన్నదాత ఫర్టిలైజర్ షాపు తనిఖీ



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 సిరి న్యూస్:** అన్నదాత ఫర్టిలైజర్ షాపు ఆగడాలు అన్న శీర్షికన సిరి న్యూస్ పేపర్ లో న్యూస్ రావడంతో దానిపై స్పందించిన నారాయణఖేడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ ఖేడ్ లో ఉన్న అన్నదాత ఫర్టిలైజర్ షాపును మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో రికార్డ్, బిల్స్, స్టాక్, ధరల పట్టిక వివరాలను పరిశీలించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు రైతులకు మందులను అమ్మిన సరైన బిల్లు ఇవ్వకపోయినా నకిలీ మందులు విత్తనాలు ఎరువులు అమ్మిన డీఏపీ, బీస్ బీస్, పొటాష్, వంటి మందులను 50 కిలోల కన్నా తక్కువగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నదాత ఫర్టిలైజర్ యజమాని శేఖర్ రెడ్డి కి హెచ్చరించారు. ఆ తరువాత తుర్కపల్లి గ్రామానికి చెందిన రైతు దమ్మాయి లింగం, పొలానికి వచ్చి పరిశీలించారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం
# సభ్యత్వ నమోదు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ )** నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంగారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు తెలిపారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ రోడ్డులోని శ్రీ గణేష్ హెయిర్ స్టైల్ షాపులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి రజోల్ ప్రభు, కార్యదర్శి మురారి, కోశాధికారులు శేఖర్, స్వాగత్ ప్రభు, పెంటయ్య, నాయకులు చరణ్, రాము, దుర్గేష్, అశోక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలకు పాకిన..
# గంజాయి కల్చర్!

గంజాయి, డ్రగ్స్ యథేచ్ఛగా విళయతాండవం చేస్తోంది.. చీకటి దందాకు అభంశుభం తెలియని టీనేజీ యువకులను, హైస్కూల్ విద్యార్థులను టార్గెట్ అవుతున్నారు.. చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.. గంజాయి, డ్రగ్స్ ముఠా దర్జాగా పాఠశాలలు, కళాశాలలను ఎంచుకుంటూ వారి దందాను కొనసాగిస్తున్నారు.. గంజాయిపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు నిద్రావస్థలో మగ్గుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కేవలం పట్టణాలకే పరిమితమైన ఈ దందా పల్లెలకు సైతం పాకింది.. పల్లెల్లో నెలకొంటున్న గంజాయి కల్చర్‌పై సిరి ప్రత్యేక కథనం.



- హైస్కూల్, ఇంటర్ విద్యార్థులే టార్గెట్
- మత్తులో ఊగుతున్న యువకులు
- ముందుగా అలవాటు చేసి దందాకు వాడుకుంటారు
- తనిఖీలకు దూరంగా అధికారులు
- వైన్స్, కల్లుపై ఉన్న శ్రద్ధ గంజాయిపై పెట్టరా ?
- ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు

### మత్తులో ఊగుతున్న విద్యార్థులు..

ఈ గంజాయి మహమ్మారికి ఒక్కసారి చిక్కుకున్నా, అలవాటుకు బానిసైనా బయట పడటం చాలా కష్టమని పలువురు చెబుతున్నారు. పాపన్నపేట మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు గంజాయి సిగరెట్లు తాగుతూ ఉపాధ్యాయులకు పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. వారు పిల్లల తల్లి దండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోకి గంజాయి సిగరెట్లు ఎక్కడి నుండి సరఫరా జరుగుతున్నాయని పలువురు వ్యక్తులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గంజాయి సిగరెట్లు సప్లై చేసే వ్యక్తులపై నిఘా పెట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వారి దృష్టి వైన్ షాపులు, కల్లు దుకాణాలపై ఉన్న శ్రద్ధ గంజాయి సిగరెట్లు సప్లై చేసే వ్యక్తుల మీద లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు దృష్టి పెట్టి గంజాయి సప్లై చేసే వారిని అరెస్టు చేయాలని పలువురు కోరుతున్నారు.



**(పాపన్నపేట-సిరిన్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో చదివే హైస్కూల్ విద్యార్థులతో పాటు, కాలేజీ విద్యార్థులకు కొందరు వ్యక్తులు ఈజీ మనీ కోసం గంజాయిని పరిచయం చేస్తున్నారు. లేత ప్రాయంలోనే పిల్లలను ఈ విషపు అలవాట్లు తమకు బానిసలుగా మార్చేసుకుంటున్నాయి. డబ్బు సంపాదన కోసం మార్గమేదైనా సరే, అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగి కొందరు వ్యక్తులు విద్యార్థులను నాశనం చేస్తున్నారు.


### విద్యార్థులే టార్గెట్‌గా దందా

గంజాయి, సిగరెట్లు అలవాటు చేయడానికి స్కూల్ విద్యార్థులను ఎంపిక చేసుకుని చీకటి వ్యాపారమైన గంజాయిని సిగరెట్ లో మిక్స్ చేసి కొందరు గంజాయి విక్రేతలు విద్యార్థులకు రహస్యంగా అమ్ముతున్నారనే ప్రచారం సాగుతోంది. చదువులో వెనకబడిన వారిని గుట్కాతింటూ మొరటుగా కనిపించే కొంతమంది స్కూల్ విద్యార్థులను గుర్తించి వారికి ముందుగా ఈ గంజాయిని అలవాటు చేసేందుకు సెలెక్ట్ చేసుకుంటున్నారు. వారితో స్నేహం పెంచుకుని మెల్లిగా వారికి మందును అలవాటు చేయడం, దావత్ లతో వారితో పాటు కూర్చోని వ్వడం చేస్తారు. తరువాత నెమ్మదిగా వారి ఎదుటే గంజాయిని స్టయిల్ గా గంజాయిని పీలుస్తూ వారిలో ఆసక్తిని కలిగిస్తారు. వారి ఆసక్తిని గమనించాక కొద్దికొద్దిగా గంజాయిని వారికి అలవాటు చేస్తారు. ఇక అంతే కొద్దిరోజుల వరకు గంజాయిని ఫ్రీగా ఇచ్చి బాగా అలవాటయ్యాక డబ్బులుంటేనే ఇస్తామంటారు. దీని కోసం పిల్లలు ఇళ్లలో దొంగచాటుగా డబ్బులు తీసుకుని వచ్చి కొంటారు. కొద్ది రోజులు పోయాక మీకు గంజాయి ఫ్రీగా దొరకాలంటే మీలో కొందరికి అలవాటు చేయాలని, వారితో వ్యాపారం చేయాలని చిట్కాలు నేర్పుతారు. ఇలా ఈ అలవాటును పరిచయం చేసి వ్యసనంగా మార్చడమే కాకుండా విద్యార్థులను కూడా వ్యాపారంలోకి దింపి పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు.

---

- చోరీపై ఫిర్యాదిస్తే పట్టించుకోని వైనం..
- నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పోలీసుల తీరు
- ఆదుకోవాలని బాధితుని మొర

# రెండేళ్లుగా ఎఫ్ఐఆర్‌కు దిక్కులేదు?



Telangana State Police Department

Reception Centre Acknowledgement

| | | | |
|---|---|---|---|
| Police Station | Narsingi (MEDAK) | District | Medak |
| Acknowledgment Number | MDK/NRSGI_MDK/310824/00263 | | |
| Date & Time of Submission | 31/08/2024 11:59:23 | | |
| Applicant Name | Bondla Venu | Service Name | Petition |
| Applicant Contact No | 9652705288 | Sub Service | Crime Related Petitions |
| | | Issue Authority | RO |

Contact the Below Officers for any Assistance

| | Office Number | Mobile Number |
|---|---|---|
| SHO | 8712657938 | |
| | 9490617018 | |

**నార్సింగి(రామాయంపేట), ఫిబ్రవరి 18(సిరి న్యూస్):** ఇంట్లో చోరీ జరిగిందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా రెండేళ్లుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటున్న వైనం మెదక్ జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్లో నెలకొంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..నార్సింగి మండల కేంద్రానికి చెందిన వేణు అనే వ్యక్తి జప్తిశివనూర్ గ్రామానికి చెందిన రజని అనే మహిళను వివాహం చేసుకున్నాడు.

అయితే జప్తిశివనూర్‌లోని వేశ్య వాటికలకు చెందిన ఓ మహిళకు పుట్టిన ఆడపిల్లను, మగపిల్లవాడిని పెంచుకున్నారు. కూతురు సంధ్యకు దగ్గరుండి వివాహం జరిపించారు. అయితే గత ఏడాదిన్నర క్రితం తన కూతురు, అల్లుడు తమ ఇంటికి వచ్చారని, తాము పనిమీద వేరే గ్రామానికి వెళ్ళినప్పుడు తన కూతురు బీరువా తాళాలు పగులగొట్టి తన భార్యకు చెందిన 20 తులాల బంగారం, రూ.10 లక్షల నగదు, భూమి పత్రాలు, తాము ఇతరులకు అప్పు ఇచ్చిన పత్రాలను తీసుకెళ్ళినట్లు పోలీసులకు 2023లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్.ఐ కేసు నమోదు చేయకుండా పంపించి వేసినట్లు తెలిపారు. ఈ సమయంలోనే వేణు భార్య రజని చనిపోయిందని, పలుమార్లు తమ డబ్బును, నగలను ఇప్పించాలని కోరగా కేసు నమోదు చేయకుండానే తిప్పించుకున్నారని వాపోయాడు. గత 2024 ఆగస్టు నెలలో సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు కేసు నమోదు చేయకుండా రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారని, తన కూతురు, అల్లుడితో లాలూచి పడి కేసు నమోదు చేయడం లేదని ఆరోపించారు. తన కొడుకు, కోడలుకు ఏ ఆధారం లేకుండా దోచుకెళ్ళారని, తమను ఆదుకోవాలని బాధితుడు వాపోతున్నాడు. ఈ విషయమై నార్సింగి ఎస్.ఐ మహ్మద్ మొహియొద్దీన్‌ని వివరణ కోరగా తాను ఆ సమయంలో ఇక్కడ లేననీ, అది వాళ్ళ ఇంటి సమస్య అంటూ దాట వేయడం జరిగింది.




ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు తీసుకపోవాలని ఉపాధ్యాయులు సన్నాహాలు చేస్తున్నారు. ఏడాదికి ఒక మారైన విజ్ఞాన యాత్రకు తీసుకపోవడం విద్యా ప్రమాణంలో ఒక భాగం. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఆ యాత్రలు ఆనందంగా సాగిపోతాయి

- సిరి న్యూస్, గుమ్మడిదల

# విజ్ఞాన యాత్రకు పోతున్నారా!

## విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

### అనుమతి తప్పనిసరి..

ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులకు విహారయాత్రలకు తీసుకెళ్లేటప్పుడు ఉన్నత అధికారుల అనుమతి తప్పనిసరి కావాలి కానీ యాత్రకు వెళుతున్న విద్యార్థుల సంఖ్య వెళుతున్న ప్రదేశం యాత్రకు పట్టే రోజులు ప్రయాణం సాధనా వంటి అన్ని అంశాలతో ఉన్నత స్థాయి అధికారులకు లెటర్ అందజేయాలి. ఉన్నత అధికారుల నుంచి అనుమతి పత్రం అందిన తర్వాత మాత్రమే బయలుదేరాలి కానీ విద్యార్థులను విహారయాత్రలకు తీసుకుపోయిన సందర్భంలో జరిగిన సంఘటన వల్ల ఉన్నత స్థాయి అధికారులు మాత్రం అనుమతిని ఇవ్వడం లేదు. ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయుల వ్యక్తిగత పూచి పైన మాత్రమే విజ్ఞాన యాత్రలకు విద్యార్థులను తీసుకొనిపోతున్నారు.

### సామాగ్రి జాబితా సిదం చేసుకోవాలి

విహారయాత్రలో అవసరమయ్యే సామాగ్రిని జాబితా సిద్ధం చేసుకోవాలి.జాబితా ప్రకారం అన్ని సమకూర్చుకోవాలి వీటిలో ముఖ్యమైనవి ప్రథమ చికిత్స పరికరాలు అత్యవసరంగా ఉపయోగపడే కొన్ని రకాల మాత్రలు కూడా వెంట ఉంచుకోవాలి యాత్రలో విద్యార్థులు ఉంటే సానిటరీ పాడ్స్ కూడా ఉపాధ్యాయురాలు వద్ద భద్రపరచాలి.సిద్ధంగా ఉన్న జాబితా ప్రకారం విద్యార్థులను బస్సులో ఎక్కించాలి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూసి వారికి బాధ్యతలను అప్పగించాలి వీరుతోపాటు యాత్రలో బాలికలు ఉంటే అదే నిష్పత్తిలో ఉపాధ్యాయురాలు ఉండాలి. మధ్యలో విద్యార్థులు బస్సు దిగాల్సి వచ్చినప్పుడు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి విద్యార్థులను ఓ పద్ధతి క్రమంలో లైన్లో నడిపించాలి రద్దీగా ఉండే రోడ్లలో నడవాల్సి వచ్చిన సందర్భంలో రోడ్డు దాటాల్సిన సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. తిరిగి బస్సులో ఎక్కేటప్పుడు జాబితా ప్రకారం ఉన్నారా లేదా అని చూసుకోవాలి . విజ్ఞాన యాత్రలో కనిపించిన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలి లేదా ఆ ప్రాంతంలో ఉండే గైడ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలి ఈ విషయాలను విద్యార్థులు తమ వద్ద ఉన్న పుస్తకాల్లో రాసుకునేలా ప్రోత్సహించాలి.

### మెళుకువలు తప్పనిసరి..

విహారయాత్రకు వెళ్లే ముందు విద్యార్థుల తుది జాబితా ఒకరోజు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. వాటి లిస్టును విద్యార్థుల వెంట వచ్చే ఉపాధ్యాయులందరికీ అందజేయాలి. పాఠశాలలో కూడా ఒక లిస్టు ను పెట్టాలి బస్సు బయలుదేరడానికి ముందు కొందరు విద్యార్థులు వచ్చి చేరుతారు వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలి వారికి తల్లిదండ్రుల అనుమతి ఉందో లేదో పరిశీలించాలి వారి పేర్లను కూడా జాబితాలో చేర్చాలి.

### విజ్ఞాన యాత్ర వల్ల లాభాలు ..

పుస్తకాలలో చదివిన విషయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూడడం వల్ల అవి పిల్లల మనోఫలకాలపై శాశ్వతంగా ముద్ర వేస్తాయి. సమాజంలో ప్రజల జీవన విధానాలను తెలుసుకోవడానికి ఈ యాత్రలు ఉపయోగపడతాయి. చారిత్రక ప్రదేశాలు దర్శించడం వల్ల వాటికి భారతీయ సంస్కృతి వారసత్వం సంపద పట్ల అభిమానం గౌరవం పెరుగుతుంది. తరగతి గదులను విడిచి బయటకు వచ్చినప్పుడు సమాజం గురించి అధ్యయనం చేస్తారు దీనితో మానసిక వికాసం కలుగుతుంది.

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే సమస్యల పరిష్కారం

- **బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**

**పెద్ద శంకరం పేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** ఈనెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విఠల్ పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి బిజెపి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ. మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, బిజెపి నాయకులు రాజమళ్ళ సాయిలు, సాయి భూషణం, భూమేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి లేకుండా చూడండి

- వేసవిలో తాగు, సాగు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలి: సీఎస్ శాంతికుమారి
- వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం
- నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నాం
- సింగూరు ప్రాజెక్టు జలాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ )** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జెడ్పి సీ.ఈ.ఓ జానకిరెడ్డి , అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లాలో వేసవి తాగునీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. తాగునీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే అనేక చర్యలు అమలులో ఉన్నాయని, మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు నిర్వహించామని తెలిపారు. జహీరాబాద్, నారాయణఖేడ్ వంటి ఏరియాలలో ముఖ్యంగా వేసవి ప్రారంభమయ్యే దశలోనే తాగునీటి కొరత ఎదురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా, మోటార్లు, పైప్‌లైన్లు, హ్యాండ్‌పంపుల మరమ్మతులు చేపట్టడం, గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు సింగూరు ప్రాజెక్టు జలాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం తాగునీటి సరఫరా కోసం సింగూరు జలాలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు నీటి కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

---

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- ఈనెల 25 నుంచి 28 వరకు నాలుగురోజుల పాటు జరగనున్న ఉత్సవాలు
- కొప్పోల్ జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ సమీక్ష

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 28 వరకు నాలుగు రోజుల పాటు జరుగుతాయి. ఈ జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, గామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో ఆమె మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజల సహకారం తీసుకోవాలని సూచించారు. బండ్ల ఊరేగింపు సమయం లో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు. నీటి గుండంలో క్లోరినేషనను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న గ్రామ సేవకులు, పంచాయతీ కార్యదర్శులను నియమించి శాంతి భద్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతి భద్రతలు పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, వైద్యాధికారి శరీపొద్దిన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సీతారామ రావు, కందుకూరి రవిందర్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక డ్రైవ్

- అందుకోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి
- గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లు 100శాతం పూర్తి చేయాలి
- రేషన్ కార్డుల వెరిఫికేషన్ పూర్తిగా పారదర్శకంగా జరగాలి
- ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి సంబంధించి పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ )** జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ క్రాంతి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా గ్రామాల్లో వేసవి తాగునీటి సమస్యల నివారణ, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లు, రేషన్ కార్డుల పరిశీలన, వసతి గృహాల తనిఖీలు, ఇందిరమ్మ హౌసింగ్ పనుల పురోగతి వంటి అంశాలపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి సమస్యను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి వనరులను ముందుగానే గుర్తించి, ఎక్కడ నీటి ఎద్దడి ఎక్కువగా ఉందో అటువంటి ప్రాంతాల్లో తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, మండల, గ్రామస్థాయిలో సకాలంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సరఫరాకు అవసరమైన పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు . గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లు 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, టాక్స్ చెల్లింపు అవసరాన్ని తెలియజేయాలని అన్నారు . గ్రామాల్లో ఇంటి యజమానులు, ఇంటిపన్ను చెల్లించేందుకు ముందుకు రావాలని కోరారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, అర్హులైన వారికి మాత్రమే రేషన్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు .ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం, పూర్తి అయిన ఇండ్లు, నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల వివరాలుపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి అనే వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి సంబంధించి పూర్తి సమాచారం అధికార యంత్రాగణానికి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలప్రత్యేకాధికారులు , పాఠశాలలను ,గురుకులాలు , సంక్షేమ వసతిగృహాలను క్రమంతప్పకుండా తనికీలు నిర్వహించాలని ఆదేశించారు . విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేవిధంగా చర్యలుతీసుకోవాలని అన్నారు .



# నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మెదక్ టౌన్ ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందన్నారు. విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,అపీష్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, మండల అధ్యక్షులు , ఆవరి శేఖర్, లింగం, సంయుద్దీన్, వెంకటరమణ, సు రేందర్ గౌడ్, క్రిష్ణ గౌడ్, ఆంజనేయులు గౌడ్, హఫీజ్ మోల్ సబ్, మల్లేష్ గౌడ్, మధు సుధాన్ రావు, బొజ్జ పవన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ పాల్గొనారు.

# రేణుక ఎల్లమ్మ దేవికి మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**మెదక్ టౌన్ ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** మెదక్ పట్టణంలో పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 31 వ వార్షిక ఉత్సవాలలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలపై రేణుక మాత అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మంగ. రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, నాయకులు గడ్డమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** కొడంగల్ నియోజకవర్గం లో శివాలయ ప్రాణప్రతిష్ట మహోత్సవంలో మంగళవారం నాడు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,కుమారులు రాకేష్ షేట్కార్, పెద్ద శంకరంపేట్ మండల అధ్యక్షులు రాయిని మధు పటేల్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు
- సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- అధికారులు, సిబ్బంది ఛాలెంజ్‌గా తీసుకొని నిర్వర్తించాలి
- టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బీ. మహేష్ దత్ ఎక్కా



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్)** సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికలకు ఎంతో తేడా ఉంటుందని, ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని నిజామాబాద్, కరీంనగర్ అదిలాబాద్ మెదక్ జిల్లాల టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఏక్కా అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఏఆర్ఓ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తారా డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని , అంబేద్కర్ స్టేడియంలోని డిఆర్సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు తో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉంటుందన్నారు ప్రతిసారి జరుగుతున్న ఎన్నికల్లో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఎస్ పి టి, ఎస్ ఎస్ టి, ఎస్ ఓ టి,ఎన్నిసి టీం ల ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, సర్వే లైన్స్ టీమ్ ఏర్పాటు పనితీరు వివరాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు హాజరు కాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు అందజేసి సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల కు సంబంధించి మొదటి, రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని , మూడవ రాండమైజేషన్ కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అభ్యర్థులు ఉన్నత విద్యావంతులని ఎన్నికల విధులను సాధారణ ఎన్నికల్లో కాకుండా ఇప్పుడు లేదు జాగ్రత్త వ్యవహరించాలని ఎన్నికల నిర్వహణను చాలెంజింగ్ గా తీసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లాలోని నోడల్ అధికారులు, ఆర్ ఓలు , తహసీల్దార్ లు, ఎన్నికల విభాగ అధికారులు, సంబంబధిత అధికారులు, పాల్గొన్నారు.

# రామాయంపేట బైపాస్ రోడ్డు ఎవరికోసం?

- ఈ బైపాస్ నిర్మాణం వల్ల నిరుపేద రైతులకు నష్టం
- భూములు, ప్లాట్లు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన
- కొందరి స్వార్థం కోసమే రూట్ మ్యాప్ మార్చారని ఆరోపణలు

**రామాయంపేట ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** రామాయంపేట మీద నుండి నూతనంగా నిర్మించనున్న మెదక్ _ ఎల్కతుర్తి బైపాస్ రోడ్డు నిర్మాణాల పట్ల ప్రజలను తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బైపాస్ నిర్మాణం వల్ల చాలామంది నిరుపేద రైతుల భూములు, ప్లాట్లు కొల్పవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ బైపాస్ రహదారి నిర్మాణం కోసం పాత రహదారి గుండా ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ వేశారు. కానీ ఇప్పుడు దానిని కాదని ఓ రాజకీయ నాయకుడు, ఓ ఉద్యోగి ఇలా మార్కింగ్ మార్చారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకరిద్దరికి సంబంధించిన భూముల రేట్లు పెరగడం కోసం నిరుపేదల రైతుల భూములు ఈ కొత్త రహదారి నిర్మాణంలో కోల్పోవడం జరుగుతుందన్నారు. పాత పద్ధతిలోనే రామాయంపేట పట్టణంలో నుండి రహదారి నిర్మిస్తే ఒకరిద్దరికి సంబంధించిన బిల్డింగులు పోతాయని ఈ విధంగా మార్చారని పలువురి ఆరోపణలు. ఇప్పటికే రామయంపేట బైపాస్ వెళ్లాక పట్టణంలో ఏ లాంటి వ్యాపారాలు జరగడంలేదని, కొన్ని సందర్భాల్లో బస్సులు సైతం పట్టణంలోకి రాకుండా వెళ్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు నిర్మించే బైపాస్ కూడా నిర్మాణం జరిగితే రామాయంపేట నిర్మానుష్యంగా మారడం, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కల్పించుకొని రోడ్డును ఆపే ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు. పాత రహదారి గుండానే రోడ్డును కొనసాగించాలని వారు కోరుతున్నారు. దాని పట్టణ అభివృద్ధి కోసం ఉన్నామని చెప్పుకునే నాయకులు ఇప్పుడు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే చాలా మందికి అన్యాయం జరిగే ఈ బైపాస్ నిర్మాణం ఆపి వేయించాలని కోరుతున్నారు.





# ప్యారానగర్ గరం..గరం..

- డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసనలు
- డంప్ యార్డు ముట్టడికి యత్నం..
- ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బైఠాయించిన నల్లవల్లి గ్రామస్తులు
- సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి
- రిలే దీక్షలో పాల్గొన్న బ్రాహ్మణ కుటుంబ సభ్యులు
- బతుకమ్మతో ఆటపాటలు..

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 18 సిరి న్యూస్ :** డంపింగ్ యార్డ్ ను ముట్టడించేందుకు పరిరక్షించు నల్లవల్లి గ్రామస్తులం పోలీసులు అడ్డుకోగా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మంగళవారం గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామానికి చెందిన ప్రజలు డంపింగ్ యార్డ్ ముట్టడి చేయాలని భారీగా ట్రాక్టర్ల పైన ముట్టడికి రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు దానితో వారు నర్సాపూర్ గుమ్మడిదల ప్రధాన రహదారి పైన నల్లవల్లి చౌరస్తా వద్ద రోడ్డుపైన బయటయించారు. ఎక్కడి వాహనాలు అక్కడనే నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధర్నా చేయడంతో వాహనాలు నిలిచిపోవడం వల్ల ఇదే దారి గుండా పోతున్న ఎమ్మెల్సీ శేరికారి సుభాష్ రెడ్డి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో తాము ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు.

## బతుకమ్మతో ఆటపాటలు

గత 13 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు గుమ్మడిదలలో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రాణాలకు ముప్పు అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. రోజు రోజుకు మహిళల సంఖ్య పెరగడంతోపాటు ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటున్నారు.






## రిలే దీక్షలో బ్రాహ్మణ కుటుంబ సభ్యులు..

మండల కేంద్రమైన గుమ్మడిదలలో గత ఏడు రోజులుగా చేపడుతున్నారు రిలే నిరాహార దీక్షలో బ్రాహ్మణ సంఘం సభ్యులు కూర్చున్నారు. వారు వారి కుటుంబ సభ్యులతో సమేతంగా రిలీ దీక్షలో పాల్గొన్నారు.









## అశ్వత్థ పత్రంపై శివాజీ చిత్రం

నారాయణఖేడ్ ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)

బుధవారం శివాజీ జయంతి సందర్భంగా అశ్వత్థ పత్రాలపై శివాజీ చిత్రాలను గీసి వినూత్నంగా నివాళులర్పించిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్.

# స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి
# భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి



- 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు వివిధ ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్

**పాపన్నపేట, ఫిబ్రవరి 18 సిరి న్యూస్ :** మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం పాపన్నపేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.ముందుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమిని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనర్జీ క్రాప్ బెస్ట్ అవార్డు అందుకున్న గోలి సంతోష్



**గజ్వేల్, ఫిబ్రవరి 18(సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయభాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందని, లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 18, సిరి న్యూస్ :** కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తరఫున వెల్దుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పడిగ దాసు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం బిజెపి నాయకులతో కలిసి చేశారు.బిజెపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగదాసు అన్నారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి తరఫున పోటీ చేస్తున్న అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల ని అన్నారు. మండలంలోని పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రం అందజేసి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిం చడంలో బిజెపి ముందుంటుందన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు శేఖర్ గౌడ్,వెల్దుర్తి మాజీ ఉపసర్పంచ్ కర్రె వెంకటేశం, కుస్తీ బాలకిషన్, శివకుమార్, విక్రమ్ సింగ్, లు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేత పల్లె సంజీవయ్య



**చౌటకూర్, ఫిబ్రవరి 18 సిరి న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ను పుల్కల్ మండల్ గొంగులూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఏఎంసి చైర్మన్ పల్లె సంజీవయ్య మంగళవారం కలిశారు. ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ బాలయ్య ఇతర నాయకులతో కలిసి ఎర్రవెల్లి లోని కెసిఆర్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భాగ్యరెడ్డి వర్మకు ఘన నివాళులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18(సిరి న్యూస్):** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 137 వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్ నందకిషోర్ పెద్దలు అనంతయ్య సార్ ప్రమోద్ కుమార్ సదానందం మోహన్ రాజు ఉదయ్ యాదగిరి రమేష్ నాగేష్ సురేష్ వంశీ అంబేద్కర్ యువజన సంఘం సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ బేగరి పురుషోత్తం పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామాయంపేట ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** దేశానికి అవసరం పడే విద్యను విద్యార్థుల కోసం అందించేందుకు విద్యా భారతి, సరస్వతి శిశు మందిరాలు కృషి చేస్తున్నాయని విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార ప్రసార విభాగ్ లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మంగళవారం పూర్వ విద్యార్థులు ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార ప్రసార విభాగ్ లింగం సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1981 నుండి 2002 వరకు సరస్వతీ శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం రోజు రోజుకు విద్యారంగం పట్ల విద్యార్థుల్లో శ్రద్ధ సన్న గిల్లుతుందని, విద్యా రంగం పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఆయన దేశంలో ఉన్న ఎన్నో పాఠశాల ల్లో విద్యార్థులకు అవసరమయ్యే కనీస సౌకర్యాలు కరువయ్యాయని, సౌకర్యాల కల్పన కోసం పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సరస్వతి శిశు మందిర్ కు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా రామయంపేట పట్టణంలో నూతన భవన నిర్మాణానికి కృషి చేయడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు .విద్యా భారతి సహకారంతో నూతన విద్యాలయం ఏర్పాటు చేసేందుకు తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోమకొండ రాములు, కన్నాపురం కృష్ణ గౌడ్, పుట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, గంగం శ్రీనివాస్, నవత్ కిరణ్ కుమార్, శ్రీరామ్ మల్లారెడ్డి, పండరినాథ్ , చింతల శేఖర్ , రైస్ మిల్ శివ కుమార్, గోరిశెట్టి రాజు , కంభంపాటి విప్లవ్, తోట గగన్ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రాంత అధ్యక్షుడు శ్రీ రెడ్డి గారి ఆరాధన రెడ్డి హరి స్మరణ్ రేడ్డి తో పాటు పడకండి సంగమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే నిర్మాణంలో నాణ్యత లోపం



- నాణ్యత పై విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలి
- సంబంధిత కాంట్రాక్టర్ ఇంజనీర్ల పై చర్యలు తీసుకోవాలి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ ) :** బాంబే నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణం పనుల్లో తీవ్ర నాణ్యత లోపం జరుగుతుందని విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.. కంది కింగ్స్ దాబా వద్ద అప్పుడే కల్వర్టు కూలిపోయి పెద్ద రంధ్రం పడిందని అన్నారు ఇదే పరిస్థితి చాలా చోట్ల ఉన్నదని అన్నారు. బాంబే హైవే రోడ్డు వెడల్పు పనులు లింగంపల్లి నుండి సంగారెడ్డి వరకు ఆరు లేన్ల రోడ్డు వెడల్పు జరుగుతున్న వాటిలో నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని అతిమేల మాణిక్ అన్నారు. అనేక చోట్ల రోడ్డు పనులలో నాణ్యత పాటించక పోవడంతో అప్పుడే కలవట్లు కూలిపోతున్నా యని అన్నారు నేషనల్ హైవే లోనే పనుల్లో ఇంత నిర్లక్ష్యం ఉంటే ఎట్లా అని ప్రశ్నించారు.. విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని నాణ్యత పాటించని కాంట్రాక్టర్ల పై నేషనల్ హైవే ఇంజనీ ర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎస్పీ



**శివంపేట్, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న ఎమ్మెల్సీపోలింగ్ బూత్‌ను మెదక్ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు జాగ్రత్తలుసూచనలుతెలిపారు.

# శివంపేటలో వాహనాలు సీజ్




**శివంపేట, ఫిబ్రవరి 18(సిరిన్యూస్):** శివంపేటలోతూప్రాన్‌సిఐ రంగా కృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీచేపట్టి ఎటువంటి ధ్రువ పత్రాలు లేని వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను దాదాపు పదింటిని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# అనంతపద్మనాభ స్వామి ఆలయ పూజారిని తొలగించాలి

- అసిస్టెంట్ కమిషనర్‌కు చక్రియాల గ్రామస్తుల ఫిర్యాదు



**చౌటకూర్, ఫిబ్రవరి 18 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధి లోని చక్రీయాల గ్రామంలోని అనంతపద్మనాభ స్వామి ఆలయ పూజారిని మార్చాలని గ్రామస్తులు కోరారు గ్రామస్తులందరూ ఏకమై మంగళవారం ఆలయ మండపంలో సమావేశమై పూజలు చేయని పూజారిని తొలగించి మరో కొత్త పూజారిని నియమించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం సంగారెడ్డిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కు సంతకాల తో కూడిన ఫిర్యాదు పత్రాన్ని మంగళవారం అందజేశారు. ధూప దీప చేయాల్సిన పూజారి చేయవలసిన ధూప,దీప నైవేద్య పూజలనుచేయడం లేదని లేఖలో పేర్కొన్నారు. అనంత పద్మనాభ స్వామి చెందిన 8 ఎకరాల దేవుడి మాన్యం అనుభవిస్తున్నప్పటికీ నిత్య పూజలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు అందుబాటులో ఉండకుండా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి పూజలు చేయని పూజారి తొలగించి కొత్త బజార్ నియమించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భానూరి లక్ష్మణ్ మాజీ చైర్మన్ రోలపాటి పండరి విష్ణువర్ధన్ రెడ్డి మైపాల్ రెడ్డి డైరెక్టర్లు అంజిరెడ్డి మన్నే నరసింహులు రోలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరి సోమన్నను కలిసిన బండారి గంగాధర్



**శివంపేట్, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ ):** ప్రజా బహుజన యుద్ధ నౌక ప్రజా గాయకుడు ఏపూరి సోమన్నని కలిసి మెదక్ జిల్లా బహుజన సన్నాహక సమావేశం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల్ బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు ముదిరాజ్, మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి పెద్ద నరసన్న, గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్, నగరపాలక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడమే కాకుండా తమిళనాడు తరహాలో చట్టబద్ధత కల్పించాలని ఓబీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపల్లి పాండు డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పొందుపరిస్తే రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని తెలిపారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిలపక్ష నాయకులు తీసుకొని ప్రధానమంత్రి ని ఒప్పించాలని పార్లమెంటులో తీర్మానం ద్వారానే చట్టబద్ధత కలుగుతుందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్టికల్ ప్రకారం చట్టబద్ధత కల్పించాలి. 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక ఎన్నికలు జరపాలని కోరారు. గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు దారుణంగా 34 శాతం నుండి 22% తగ్గించి తీరని అన్యాయం చేసిందని ఇప్పటికైనా బీసీల గురించి మాట్లాడే నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి బీసీ రిజర్వేషన్ల పెంపుపై కృషి చేయాలని వివిధ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు తమ గలం విప్పి ముందుకు రావాలని కోరారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బి. జగదీష్ బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ,గోరు కంటి రమేష్ కుమార్, జిల్లా యువ నాయకులు, నిఖిల్ మరియు కార్తీక్ కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.

# సీజ్ చేసిన వాహనాలు వేలం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 18(సిరి న్యూస్):** నారాయణఖేడ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం నాలుగు ద్విచక్ర వాహనాలకు వేలంపాట జరిగింది. ఇందులో 4 వాహనాలకు రూ.74వేలు నిర్ణయించగా రూ.1,23,600 రావడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వేలం పాటలో 67శాతం అధికంగా డబ్బులు రావడం జరిగిందని అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మానెమ్మ తెలిపారు. వేలంపాటలో అత్యధికంగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్ రఘునాథ్ రెడ్డి, సబ్ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, సిబ్బంది రామకృష్ణ, సాయిలు, రాజు, అనసూయ పాల్గొన్నారు.

## కుంభమేళా యాత్రకు శివ స్వాములు



**శివంపేట్, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని కాశీ, కుంభమేళా యాత్రకు బయలుదేరారు. అంతకుముందు శివ స్వాముల ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ గురు స్వామి కొడకంచి గణేష్ గౌడ్ స్వామి, ఇసు గారి మల్లేష్ స్వామి, బాసంపల్లి నాగరాజు గౌడ్ స్వామి, ఎరుకలి వెంకటేశం స్వామి, ఈసు గారినర్సింలు స్వామి, తదితర స్వాములు, మరియు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ మహా పడిపూజ



**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** మండల కేంద్రంలో మంగళవారం శివ మహాపడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భవాని శివస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామి వారికి గురుస్వాములు భాస్కర్, సంగమేశ్వర్ తదితరులు ప్రత్యేక అభిషేకాలు, పుష్పాభిషేకం, మెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు పాడిన భజనలు, కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి శివస్వాములు హాజరయ్యారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరి



**సిద్దిపేట, ఫిబ్రవరి 18 సిరి ప్రతినిధి:** ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉంటే నేరాలు నియంత్రణలో ఉంటాయని సిద్ధిపేట రూరల్ పోలీసులు తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామంలో సీసీ కెమెరాల అవగాహన సదస్సు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న నేరాల, దొంగతనాలు తొందరగా ఛేదించటానికి సీసీ కెమెరాల ప్రాధాన్యత ఎంతో ముఖ్యమని చెప్పారు. ప్రతీ ఒక్కరూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎవరైనా అనుమానంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో మహిళ సంఘాలు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎండిన చెట్టు.. పొంచి ఉన్న ప్రమాదం



నారాయణఖేడ్ మునిసిపల్ పరిధిలోని మన్సుల్ పూర్, చాంద్ ఖాన్‌పల్లి మధ్యలో ఒక పెద్ద వృక్షం పూర్తిగా ఎండిపోయి ఉన్నందున ఎప్పుడు విరిగి మీద పడుతుందో అని భయపడుతూ వెళుతున్నారు. ఆ రహదారిపై వందల వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఎప్పుడు విరిగి పాదాచారుల, వాహనాల మీదనో పడుతోందని ఆ రహదారి గుండా వెళ్లేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ముందు జాగ్రత్తగా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు దృష్టిసారించి ఆ చెట్టును తొలగించాలని ప్రయాణికు లు కోరుతున్నారు.

**- నారాయణఖేడ్, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)**

# శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డిలోని పాతబస్తి ప్రాంతంలో పురాతనమైన సంగమేశ్వర ఆలయం లో శివరాత్రి ఏర్పాట్లను మంగళవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పరిశీలించారు. ఆలయం మొత్తం కొత్త రంగులతో అలంకరించాలని తెలిపారు. విద్యుత్ దీపాలు అలంకరణ, సౌండ్ సిస్టం, శివరాత్రి రోజు వొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని శివరాత్రి ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు.



## బ్యాంకు లింకేజీ టార్గెట్ పూర్తి చేయాలి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 18(సిరి న్యూస్):** వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం నాడు వివోఎల రివ్యూ మీటింగ్ జరిగింది. ఈసందర్భంగా డిఆర్డిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ టార్గెట్ అచీవ్మెంట్ 130% చేయాలని బ్యాంకు లింకేజీ ఎంపిని 0.5 శాతంకు తగ్గించాలని సూచించడం జరిగింది. ప్రోగ్రాం లో భాగంగా ప్రతి మహిళ ఒక మొక్క నాటాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ఎం గంగారం, ఏపీఎం శంకరయ్య, సీసీలు సత్యం, యాదగిరి, కిషన్ రజిత, స్త్రీ నిధి ఏఎం కర్ణాకర్ వీఏవోలు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ మందిరం వార్షికోత్సవం

**సదాశివపేట, ఫిబ్రవరి 18 సిరి న్యూస్:**

బంగారు మైసమ్మ మందిరం 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాడు ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ తరపున అడ్డగట్ల మనోహర్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ఎం మల్లేశం పర్యవేక్షణలో కళశాల ఊరేగింపుతో అభిషేకం, చండీ హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని కలశాల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ పద్మశాలి అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవాధ్యక్షులు అంబటి విశ్వనాథం, కోట రవీందర్, పుట్టపర్తిని బాలకృష్ణ, ఆటిపాముల కృష్ణ, దుబ్బుడం సుదానందం, ఎల్ల చంద్రశేఖర్,అడ్డగట్ల శంకర్, వెంకటేశం, వడిచర్ల శ్రీను, గంజి వెంకటేశం,కోట రుక్మయ్య తదితరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



